కృష్ణవేణి - ఆది

సదయ మానస సరో - జాత మాదృశవశం
వదముదా హం త్వయా - వంచనీయాకిం

జలధి కన్యాపాంగ - చారు విద్యుల్లతా
వలయ వాగురి కాంత - వనకురంగ
లలిత భవదీక్షావి - లాసమన సిజబాణ
కులిశ పాతైరహం - క్షోభణీయాకిం ?

ధరణీ వధూపయో - ధరకనక మేదినీ
ధర శిఖర కేళిత - త్వర మయూర
పరమ భవదీయ శో - భన వదన చంద్రాశు
తరణి కిరణైరహం - తాపనీ యాకిం ?

చతుర వేంకటనాధ - సంభావ యసి సం
ప్రతియధా తత్త్వకా - రం విహాయ
అతిచిర మనాగత్య - హంత సంతాపకర
కితవ కృత్యై రహం - ఖేదనీ యాకిం ?

దయగల మనసు దామరలుగల నావంటివాళ్ళను మభ్యపెట్టి లోబరచుకొనే మాట నేర్పరికాడా ? హాస్యానికైనా, ఆటగానైనా నీవు నన్ను వంచింపవచ్చునా ? నీచే వంచింపదగిన దాననా నేను అని స్వామియందు అవ్యాజానురాగంతో, విరహతాపం చెందిన ఒక నాయిక, శ్రీభూదేవులకన్న అన్య అయిన భామ పల్కిన నెయ్యపు పల్కులివి.

జలధికన్యయైన లక్ష్మీదేవి సుందరమైన కంటి కొనచూపుల విద్యుల్లతా వలయపు ఉచ్చులో చిక్కుకొని ప్రకాశిస్తున్న వనకురంగమా ।- అడవిజింకల రాజా ! అని సంబోధన. లలితములైనప్పటికీ నీ చూపులనే మన్మధుని తూపుల వజ్రాయుధ ఘాతములతో క్షోభపెట్టదగినదాననా నేను ?

భూదేవి కుచములనే బంగారుకొండలపై ఆటలాడు నేర్పరి నెమలీ ! (అని సంబోధన) శోభస్కరమైన నీ మోము నుండి వెడలే వెన్నెలతో నాపాలిట సూర్యుని (ఎండగాపుతో) కిరణములతో నన్ను తపింపజేయవచ్చునా ? తపింపబడదగినదాననా నేను ?

చతురుడవైన శ్రీ వేంకటపతీ ! అప్పటిదాకా నాతో ప్రవర్తిస్తున్న నీ వైఖరి మార్చుకో. (ఎప్పుడూ నా చెంతరాక నాకు బాధ కల్గజేస్తున్నవాడా) కపటకృత్యము లొనర్చకు. బూటకపు ప్రేమ చూపకు. అటువంటి వాటిచే నేను బాధింపదగ్గదాననా ? అంటూన్న ఈ శృంగార నాయిక మాటల చాటున అన్నమాచార్యుల మనసు సొగసు తొంగిచూస్తున్నది.